

మీరు కూర్చుని ఓం అని జపించిన ప్పుడు, ఓం యొక్క అర్థం, అంటే శాశ్వతత్వం, అంటే అనంతం, మీ లో వ్యక్తమవడం ప్రారంభమవుతుంది. అది మీ వద్దకు వస్తుంది. ఓం గురించి ఆలోచించి, దానిని జ పించడం ద్వారా, మీలో సాక్షి స్పృ హ జరగడం ప్రారంభమవుతుంది. మీరు దృశ్యం నుండి వేరు కావడం ప్రారంభిస్తారు.ప్రత్యక్ష చేతన - మీ లోని విభిన్న స్పృహ వికసించడం ప్రారంభమవుతుంది. ఆలోచనలు రావడం మరియు కదలడం మీరు చూస్తారు - మీరు ఆలోచనలు కా దు. మీరు భావన కాదు, మీరు శరీరం కాదు - ఈ భావాలు ఆకస్మి కంగా ఉ త్పన్నమవుతాయి. “నేను శరీరం కాదు, నేను ఆలోచనలు కా దు, నేను నా భావోద్వేగాలు కాదు - నేను ఇవన్నీ కాదు”! అది ప్రత్యక్ష చేతన. కాబట్టి ఆ స్పృహ స్థితి ఉద్భ విస్తుంది.అప్పుడు అన్ని అడ్డంకు లు తొలగిపోతాయి. అక్కడ అడ్డం కులు అస్సలు తలెత్తవు! లేకపోతే మీకు అనేక అడ్డంకులు వస్తాయి. మీరు కొన్ని అభ్యాసాలు చేయడాని కి కూర్చుంటారు మరియు అనేక అ డ్డంకులు వస్తాయి.కానీ ఓం మరి యు దైవిక సూత్రానికి లొంగిపోవ డంతో, అడ్డంకులు కేవలం ఆవిరై పోతాయి

-గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ


# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 10 | సంచిక : 344 | మంగళవారం | 7 అక్టోబర్ 2025 | పేజీలు : 04 వెల ₹5




## సుప్రీం కోర్టులో అనూహ్య ఘటన

- చీఫ్ జస్టిస్‌పై న్యాయవాది దాడికి యత్నం
- తీవ్రంగా ఖండించిన మోదీ, రాహుల్
- దేశ చరిత్రలో ఇదో చీకటి రోజు : సీఎం రేవంత్

02

## వైద్యశాస్త్రంకు నోబెల్

- విశేషకృషికి ముగ్గురికి ప్రకటన



వైద్యశాస్త్రంలో విశేష కృషి చేసినందుకు మేరీ ఇ.బ్రంకో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకగుచీకు నోబెల్ పురస్కారం 2025 వరించింది. రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ముగ్గురికీ అవార్డు దక్కింది.

02

# అక్కడే తేల్చుకోండి

రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్లపై సుప్రీంకోర్టు అభ్యంతరం



## హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం

### సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ

### సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్

మిగతా 2 లో




## నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

14న కౌంటింగ్.. అదేరోజు ఫలితం

04



# అన్ని విధాలా అండదండ

## అమెరికా ఫార్మా కంపెనీతో అంగీకారం

- హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం
- రూ.9 వేల కోట్ల భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం
- సీఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మం ఓత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది. రూ.9 వేల కోట్లతో ప్లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు.ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్సిటీ బోర్డు

మిగతా 2 లో



# కచ్చితంగా కట్టుబడ్డాం

## సుప్రీంతీర్పు శుభ పరిణామం

### ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో

మిగతా 3 లో

## 42శాతం రిజర్వేషన్లకు ఢోకా లేదు

సుప్రీం తీర్పు శుభపరిణామం ● పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

2



## మోగిన బీహార్ ఎన్నికల నగారా

- రెండు విడుతల్లో ఎన్నికల నిర్వహణ
- నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు
- నవంబర్ 14న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు
- 90 వేల పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు
- ఈవీఎంలపై తొలిసారి అభ్యర్థుల కలర్ ఫొటోలు
- ఓటు వేయనున్న 7.43 కోట్ల మంది
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం

04

# శరవేగంగా టీమ్స్ ఆసుపత్రుల నిర్మాణం

- మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం
- మీరు బకాయిలు పెట్టిన డబ్బులు చెల్లిస్తున్నాం
- శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి

03





02

## ఎకరం ఎవరెస్టంత

- రాయదుర్గంలో వేలంలో అత్యధిక ధరకు అమ్మకం

# రేవంత్ కటింగ్ మాస్టర్

### మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం ముట్టడి

యూరియా కొరత తీర్చాలని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు గురువారం ముట్టడించారు. అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది.

03



